# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాల్గొన్న మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ, మక్తల్ ఎమ్మెల్యే**

**మక్తల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటు వంటి బాటలో నడవాలి అని బీద, బడుగు బలహీన వర్గాలు, తాడిత పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ ఔన్నత్యాన్ని పెంచిన మన డా బి.ఆర్ అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరికి ఆదర్శనీయుల కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడిని స్మరించుకుంటూ వారి 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టి నాయకులు కర్నే స్వామి బాయికాడి రాజశేఖర్ రెడ్డి, సంఘం బండ బాలరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు ఏ. రవికుమార్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్ , గొల్లపల్లి నారాయణ, జుట్ల అంజప్ప కార్యకర్తలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

**వనపర్తిలో..**

**వనపర్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఆనాటి కాలములో ఉన్న అస్పృశ్యత్య, అంటరానితనపై అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భావి భారతదేశం ఏ విధంగా ఉండాలో ఊహించి ప్రపంచం మెచ్చిన భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని కొనియాడారు. అంతటి మహనీయుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మల్లికార్జున రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, సంఘ నాయకులు గంధం నాగరాజు, రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

**గద్వాలలో..**

**గద్వాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం గద్వాల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవ భారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఏఓ నరేందర్, జిల్లా బి. సి.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

**నాగర్‌కర్నూల్‌లో..**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్14 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహనీ యుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనియాడారు. సోమవారం నాగర్‌కర్నూలు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ స్వాతంత్ర ఫలాలు దేశంలోని ప్రజలందరికీ అందాలనే దృఢ సంకల్పం తో భారత రాజ్యాంగాన్ని రచించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహనీయుడని, దళిత గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడిగా అభివర్ణించారు. సమాజంలో సమానత్వం, న్యాయం మరియు స్వేచ్ఛ కోసం అహర్నిశలు ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపె రుగని పోరాటం చేసిన వ్యక్తి, భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావిగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి శ్రవణ్ కుమార్, కులసంఘాలనాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పూలే అంబేద్కర్ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**బిజినేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు దళిత బహుజన, కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజినేపల్లి మంగనూరు గ్రామాల్లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళి అర్పించి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. దళిత బహుజన రాష్ట్రనాయకులు మంగి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. కార్యక్రమాల్లో మిద్దె రాములు, మలిశెట్టి వెంకటస్వామి, తిరుపతయ్య, అమృత్‌రెడ్డి, దశరథం, విల్సన్, మిద్దె సూరి, రాము నాయక్, రాజేందర్ గౌడ్, నరేందర్ గౌడ్, గంగారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పాంగనూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## శక్తిపీఠంలో ఏం జరుగుతోంది..?

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక శక్తిపీఠం అది. ఈ క్షేత్రం రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపురంలో ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపునకు నోచుకోలేని ఈ క్షేత్రం ప్రస్తుతం స్వరాష్ట్ర పాలనలో కూడా అనచివేతకు, నిరాధరణకు గురవుతుంది. ఇందుకు ప్రధాన కారణం ఇక్కడి ప్రాంత నేతలకు ఆలయంపై శ్రద్ధ లేకపోవడం అనేది ప్రధాన కారణం. ఇక ఆలయంలో దేవదాయశాఖ నుండి వేలకు వేలు వేతనాలు తీసుకోనే అధికారుల నుండి అటెండర్ల వరకు కూడా ఆలయ ఆదాయాన్ని ఇష్టారాజ్యంగా కొల్లగొడుతున్నారు. ఆలయంలో ఎక్కడ చూసినా అవినీతి మరకలే.. ఇక్కడ పని చేసే సిబ్బంది దశాబ్దాల కాలంగా పాతుకుపోయారు. దీంతో అవినితీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. ఇక్కడ పని చేసే అటెండర్ నుండి ఆలయ ఈఓ వరకు ఒకొక్కరూ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారు. ఇక్కడి దేవస్థానం ఉద్యోగుల పై అధికారి పై ఎన్ని అవినితీ ఆరోపణలు వచ్చినా... అసెంబ్లీ సాక్షిగా గళం ఎత్తినా... దేవదాయశాఖ మందు ఆందోళనలు చేసినా, మీడియాలో కథనాలు ప్రచురితమైనా, విజిలెన్స్ అధికారులకు ఆధారాలతో సహా నివేదించినా, కోర్టులు ఈ విషయాన్ని సుమోటోగా తీసుకున్నా ఇక్కడ అవినీతి పై దేవదాయశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటే దేవదాయశాఖ ఉన్నతాధికారుల తీరు అంతుపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

*అలంపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



జోగులాంబ దేవి అమ్మవారి ఆలయం

- అమ్మవారి పవిత్రతకు రక్షణేది..
- అలంపూర్ క్షేత్రానికి అవినీతి మరకలు..!
- ఇంటి దొంగకే చేతికి తాళాలు ?
- అటెండర్ నుంచి అధికారుల దాకా ఇష్టారాజ్యం
- దొంగ లెక్కలపై కిమ్మనని పాలక మండలి
- పేరుకే తీర్మానాలు..
- అసెంబ్లీలో గళం వినిపించిన చర్యలు శూన్యం

2005 జోగులాంబ అమ్మవారి పునః ప్రతిష్ట అనంతరం ఈ క్షేత్రంకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగతూ వచ్చింది. దీంతో ఆదాయం కూడా కోట్ల పెరుగుతూ వచ్చింది. ఒకప్పుడు ఈ ఆలయం కరెంటు బిల్లులు, టెలిఫోన్ బిల్లులు కట్టాలన్నా లేదా సిబ్బందికి వేతనాలు ఇవ్వాలన్నా హుండి తెరచి పావల, అర్ధరూపాయ, రూపాయ బిల్లలు తీసి లెక్కకట్టి, పొట్లాలు కట్టి బిల్లులు చెల్లించే దీన పరిస్థితి ఉండేది. కానీ ఆలయ పునః ప్రతిష్ట తరువాత ఈ ఆలయాలకు భక్త, యాత్రికులు పెరగడంతో కోట్ల ఆదాయన్ని చవి చూశారు. దీంతో ఇక్కడ చాలాకాలంగా బదిలీలు లేకుండా పాతుకుపోయిన ఆలయ సిబ్బంది తమ చేతివాటానికి పని చెప్పారు. దీంతో అటెండర్ నుండి ఆలయ ఈఓ వరకు ఆదాయానికి మించిన ఆస్తులు కూడ గట్టుకున్నారు. 2005 ఆలయం ప్రతిష్ట అయిన తరువాత ఉద్యోగంలో చేరిన సిబ్బంది సైతం వందల ఎకరాల భూములు, లక్షల రూపాయల విలువ చేసే ఐ ఫోన్లు, చేతికి బంగారు కంకణాలు, ఉంగరాలు, కార్లు, బంగలాలు సంపాదించడం వెనక ఆలయ వ్యవహారాలు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అందరికీ వాటాలు..?**

శక్తి పీఠంలో ఇంత జరుగుతున్నా దేవదాయ శాఖ అధికారులకు తెలియదా.? అంటే ఖచ్చితంగా తెలుసనే అంటున్నారు. కానీ ఆలయం నుండి ప్రతీ నెల తమకు రావాల్సిన వాటా క్రమం తప్పకుండా వస్తుండటంతో దేవదాయశాఖ ఉన్నతాధికారులు ఈ ఆలయానికి ఒక్క సారి కూడా అడుగుపెట్టడం తనఖీలు చేయడం మానేశారు. కంటికి కనిపించే అవినీతీ చిట్టా ఇది ఆలయంలో బహిర్గతంగా కంటికి కనించే అవినీతి చిట్టా కొంత బయటకు వచ్చింది. అప్పటి మంత్రి జేసీ దివాకర్ రెడ్డి దేవదాయశాఖ మాత్యులుగా పని చేసిన హయాంలో అలంపూర్ క్షేత్ర అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యార్థం 10 గదులతో వసతి భవనం నిర్మించారు. ఇందుకు సంబంధించిన గుత్తేదారుడు పనులు పూర్తి చేయగానే అతడికి దేవస్థానం ఫైనల్ బిల్ కూడా ఇచ్చేసింది. తరువాత ఈ భవనం చాలాకాలం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో మూడేళ్ల కిందట ఆలయ ఈఓ పురేందర్ కుమార్ దేవస్థానం నుండి మళ్లీ రూ.30లక్షలుకు పైగా ఖర్చు పెట్టి వసతి గదులను ప్రారంభించారు. పనులన్నీ పూర్తి అయితేనే ఫైనల్ బిల్ చెల్లిస్తారు. మరి అలాంటప్పుడు మళ్లి దేవస్థానం నుండి రూ.30 లక్షలకు పైగానే ఖర్చు చేయడం పై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దేవస్థానంలో ప్రతీ నెల నెలా హుండీ లెక్కింపు జరుగతుంది. ఇందులో చాలా విదేశీ కరెన్సీ కూడా వస్తుంది. ఎంత విదేశీ కరెన్సీ వచ్చింది.? విదేశీ కరెన్సీని మార్పు చేస్తే ఎంత ఆదాయం వచ్చింది.? ఆ డబ్బు ఏమైంది.? అనే విషయాలు దిగంబర రహస్యంగా మిగిలిపోయాయి. అలాగే సుమారు 50 ఏళ్లుగా హుండి తీస్తున్న సమయంలో హుండిలో లెక్కింపులో వచ్చే మిశ్రమ వెండి, బంగారు ఇప్పటి దాక ఎంత ఉంది.? దాన్ని ఏం చేశారు? అనే విషయాలు కూడా ప్రశ్నార్థకంగానే ఉన్నాయి.

**నకిలీ రసీదులు..**

ఆలయంలో రశీదు పుస్తకాలు డబుల్ ప్రింట్ చేయిస్తు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడ లేకపోలేదు. భక్తులు ఉత్సవాల సమయంలో పూల అలంకరణలు, విద్యుత్‌అలంకరణలు, పూజాసామగ్రి ఇస్తున్నప్పటికీ దేవస్థానం మాత్రం వాటినే తామే కొనుగోలు చేసినట్టు నకిలీ రశీదులు జమ చేసి రికార్డులలో మళ్లీ బిల్లులు పెట్టుకుంటున్నారు. ఏటా ఆడిటర్‌కు మామాళ్లు ముట్టజెబుతూ రికార్డులు సవ్యంగా ఉన్నట్టు జాగ్రత్తలు పడుతున్నారు. ఇక తమ పిల్లలకు –మిగతా3లో..




గుత్తేదారు నుండి 50,000 ఫోన్ పేలో వేయించుకున్న అధికారి



SAREES GIVEN TO SATISH IAH

| DATE | SAREES | AMOUNT | PAID DATES | AMOUNT |
|---|---|---|---|---|
| 3.11.22 | 589 | 98380 | | |
| 4.11.22 | 1750 | 361280 | | |
| 5.11.22 | 1250 | 246310 | | |
| 6.11.22 | 1180 | 195590 | 04.12.22 | 98380 |
| 16.11.22 | 350 | 51060 | 24.03.23 | 50140 |
| 17.11.22 | 350 | 53180 | 12.04.23 | 70230 |
| 18.11.22 | 180 | 28640 | 16.07.23 | 166280 |
| 22.11.22 | 365 | 74950 | 01.05.24 | 114970 |
| 23.11.22 | 303 | 47650 | | |
| 6.12.22 | 310 | 69170 | PAID | 500000 |
| 7.12.22 | 370 | 82885 | | |
| 12.01.24 | 310 | 67250 | | |
| 12.01.24 | 300 | 68045 | | |
| 12.01.24 | 1722 | 334685 | | |
| | 9329 | 1779075 | | |

| TOTAL AMOUNT | PAID | TOTAL DUE |
|---|---|---|
| 1779075 | 500000 | 1279075 |

50,000 ఆలయ అకౌంట్లో చూపించిన అధికారులు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం!

**అంబేద్కర్ స్ఫూర్తితో గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కృషి : మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కొల్లాపూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అంబేద్కర్ లాంటి మహనీయుల చరిత్ర, వారి రచనలు, సిద్ధాంతాలు, ఆశయాల గురించి తెలిపే గ్రంథాల కోసం ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల చొప్పున నిధులు కేటాయిస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలోని పలు మండలాలలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. కొల్లాపూర్ పట్టణం, పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం, చిన్నంబావి మండల కేంద్రంతో పాటు చిన్న దగ డగ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను మంత్రి జూపల్లి స్మరించుకున్నారు. బోధించు – సమీకరించు – పోరాడు సిద్ధాంతాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అనేక గ్రంథాలను అధ్యయనం చేసి, అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని, అంబేద్కర్ కలలుగన్న సమ సమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలిపారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. తన మంత్రి నిధులు రూ.5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 2 కోట్లను గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల చొప్పున గ్రంథాల యాల అభివృద్ధికి, ప్రతీ గ్రామానికి 1 లక్ష రూపాయల క్రీడల అభివృ ద్ధికి మొత్తం రూ. 1 కోటి కేటాయించనున్నట్లు వెల్లడించా రు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను తెలిపే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.



అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పిస్తున్న మంత్రి జూపల్లి

# ఈతకు వెళ్లి ఐదుగురు జలసమాధి

**- దివిటిపల్లి వద్ద క్వారీలో ముగ్గురు.. మోతిఘనపూర్ చెరువులో ఇద్దరు..**

**- మహబూబ్‌నగర్ జిల్లాలో ఘటన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** ఈతకు వెళ్లి ఐదుగురు జలసమాధి అయిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి ముగ్గురు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దివిటిపల్లి సమీపంలోని మెడికల్ కాలేజ్ క్వారీలో కొందరు యువకులు ఈతకు వెళ్లారు. దాదాపు రెండు దశాబ్దాల కింద మట్టి తీయడంతో పెద్ద పెద్ద గుంతలుగా మారాయి. దీంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదిలేయడంతో గుంతల్లో నీళ్ల నిలువడంతో వేసవిలో యువకులు స్విమ్మింగ్ చేసుంటా రు. ఈక్రమంలో సోమవారం దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు క్వారిలో పడి మృతి చెందారు. గమనించిన వారు చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. రోదనలు మిన్నంటాయి. మృతి చెందిన వారిలో ఎండి మహమూద్ (30), విజయ్(32), అయ్యప్ప(16)గా పోలీసులు నిర్ధారించారు. ఈతకు వెళ్లి మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ క్రేషియా, కుటుంబంలో –మిగతా3లో..



నీటి గుంతలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసిన దృశ్యం

# అంబేద్కర్ అందరివాడు : ఎమ్మెల్యే యెన్నెం

**ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద అభివృద్ధి పనులు**

**మహబూబ్‌నగర్ విద్యానిధికి విశేషంగా ఆదరణ**

**షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో**

**ఘనంగా జయంతి వేడుకలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా .బి.అర్.అంబేద్కర్ అందరి వాడని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంతవరకు రాజ్యాంగంలో ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించారని ఆయన చెప్పారు. భారత దేశంలో రాజ్యాంగాన్ని ఖురాన్, బైబిల్, భగవద్గీత లాగా ఆచరిస్తారని, అందుకే మన దేశంలో ఎటువంటి వైషమ్యాలు లేకుండా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు గానీ, చట్టాలు అమలు చేసే అధికారులు కానీ, అంబేద్కర్, పూలే గారి స్ఫూర్తిని వాళ్ళు అర్థం చేసుకుంటే మన భారతదేశం అఖండంగా మిగతా దేశాల కంటే గొప్పగా నిలబడుతుందని ఆయన అన్నారు. అగ్ర వర్ణాలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు అందరూ ఈరోజు సుఖసంతోషాలతో భారత దేశంలో ఉండగలుగుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ చూపిన విధానం అని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని, ఏ వర్గానికి కేటాయించిన బడ్జెట్‌ను ఆ వర్గానికే కేటాయించి వారి అభివృద్ధికి కార్యాచరణ ఉండాలని 100మంది ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. అందుకే కేవలం కేవలం ఒక్క హన్వాడ మండలంలోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమన్నారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు అందరి సహకారం తనకు కావాలన్నారు. మీ పిల్లలను మంచిగా చదివించాలని, చదువు కుంటే భవిష్యత్తు బంగారు మాయమవుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికి 50 లక్షల రూపాయలు విద్యా నిధికి వివిధ రంగాల వ్యక్తుల నుంచి విరాళాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు మహబూబ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లోనే ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామని ఆయన చెప్పారు. ఈ నెల 16 నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వకీల్ భీమయ్య, నర్సింహులు, వెంకటేష్, సామెల్, యాదయ్య, రవికుమార్, చెన్న కేశవులు, శ్రీరాములు, బండారి రాములు, బాలపీరు, రఘునాథ్, చర్ల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## నిరుపేదల కడుపు నింపేందుకే
# సన్న బియ్యం పంపిణీ

**ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల కడుపు నింపుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దళితవాడలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంధం చిన్ననా గన్న ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కరు ఇబ్బందు లకు గురికాకూడదని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పాటు, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందిస్తుందని తెలిపారు.



దళితవాడలో సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం : వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం వనపర్తి మండలం శ్రీనివాసపురంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో మొత్తం 422 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామని రైతులు వరి ధాన్య విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ సిబ్బంది, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమ్రోగిన శివనామస్మరణ..

**అగ్నిగుండంలో నడిచిన భక్తులు**


అలంకరణ భూషితుడైన శ్రీ రామలింగేశ్వర స్వామి

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 14 ప్రభాత వార్త :** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఆదివారం రాత్రి వివిధ గ్రామాల భక్త బృందంచే భజన కీర్తనలు,వీరశైవ లింగాయత్ ఆధ్వ ర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ నంది కోళ్ల సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. తెల్లవారుజామున ఉప వాస దీక్షలను చేపట్టిన భక్తులు అగ్నిగుం డంలో నడిస్తే సకల పాపాలు తొలుగు తాయన్న విశ్వాసంతో ఓం నమశ్శివాయ నామస్మరణతో అగ్నిగుండంలో నడి చారు. సమీపంలోని భక్తులందరూ ఒక్కసారిగా ఓం నమశ్శివాయ నామస్మర ణతో దేవస్థాన పరిసర ప్రాంతాలు పులకరించాయి. సోమవారం స్వామివారికి మహా రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలను అర్చకులు భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. మంగళవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరగ నున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక శాఖ ఆధ్వ ర్యంలో కొనసాగుతున్న అగ్నిమాపక నివారణ వారోత్సవాలలో భాగంగా సోమ వారం మున్సిపల్ కేంద్ర మైన ఆత్మకూరు పట్టణం లోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్ని ప్రమా దాల నివారణపై ప్రత్యేక అవగాహన ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా ఆత్మ కూర్ అగ్గిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా పశువులు వాసిన అమరులను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వారోత్సవాలను విజయవంతంగా కొనసాగి స్తున్నామని అందులో భాగంగానే అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహ రించాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాలను అగ్నిమాపక శాఖ అధికారులు ఉపయోగించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అగ్నిమా పక ప్రమాదాల నివారణలో అసువులు బాసిన అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆత్మకూరులోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన అవగాహన సమావేశంలో అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లపై చేసిన సూచ నలను పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈకార్యక్రమంలో అధ్యమాపక శాఖ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి,నరసింహారెడ్డి,భీమేశ్వర్‌రెడ్డి,మోహన్ ,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరులోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు ఘనంగా నివాళులర్పించారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

## ఉప్పునుంతలలో చలి వేంద్రం ప్రారంభం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో సోమ వారం గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో చలివేం ద్రాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ వారి ఆ ధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రాన్ని పలువురు నేతలు పాల్గొని ప్రారంభిం చారు.ఈప్రారంభోత్స వం లో మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండ ల పంచాయతీ అధికారినారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య గౌడ్, శ్రీ ఉమా మహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లెలక్ష్మయ్య,అంతటి శేఖర్‌గౌడ్, సిహె చ్ తిరుపతయ్య, మేకల రామచంద్రయ్య, అంగన్వాడికార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


పోచమ్మ చౌరస్తాలో చలి వేంద్రం ప్రారంభం

## వైద్యురాలిని సన్మానించిన ఎంపి డికె అరుణ

**మక్తల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి చెందిన జి.పావని ఇటీవల మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టాను పొందారు. ఈ మేరకు సోమవారం కర్ని గ్రామానికి వచ్చిన మహబూబ్‌నగర్ ఎంపి డికె. అరుణ వైద్యురాలిగా పట్టా పొందిన జి. పావనిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. వైద్య విద్యలో భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జి. బలరాం రెడ్డి, గాసం చిన్న రంగప్ప, నాయకులు కర్నిస్వా మి, విజయ భాస్కర్ రెడ్డి, పురుషోత్తము తదితరులు పాల్గొన్నారు.


వైద్యురాలిని సన్మానిస్తున్న ఎంపి డికె అరుణ

## అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేసిన డిఎస్పీ మొగులయ్య

**గద్వాల,ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ఈ నెల 14 నుంచి 20 తేది వరకు నిర్వహిం చే అగ్నిమపక వారోత్స వ లను పురస్కరించుకొని గద్వాల్ డీఎస్పీ మొగులయ్య సోమవారం పోస్టర్‌ని ఆవి ష్కరించారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ మొగులయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమా దాల పట్ల ప్రజలు అవగా హన కలిగి ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101 కి కాల్ చెయ్యాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న గద్వాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి.అశోక్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో ప్రజలు పాల్గొని అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.రాకేష్, గద్వాల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటయ్య, ఎండి. గౌస్ పాషా, ఆనంద్, లక్ష్మన్న నాయుడు, సందీప్, మహేందర్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన డిఎస్పీ

## యాదగిరికి అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారం

**కొల్లాపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సింగోటం గ్రామానికి చెందిన సి.యాదగిరికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, హైదరాబాద్లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సింగోటం వాసి,డాక్టర్ సి. యాదగిరికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని సోమవారం గుంటూరులోని ఏపీ కళాశాలలో అందుకున్నారు. విద్య,వైద్యం,సాహిత్యం,జ్యోతిష్యం,సామాజిక సేవా రంగాలలో అతను చేస్తున్న కృషిని గుర్తించి, సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ అనే సంస్థ ప్రతినిధులు నాగయ్య తదితరులు ఈ అవార్డును ప్రధానం చేసారు. ఈ అవార్డు రావడం పట్ల డా.యాదగిరి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మిత్రులు మధుసూదన శర్మ, మరికంటి నరసింహ,ఆమని కృష్ణ,డా.తూర్పింటి నరేష్,డా. గుడేలి శీనయ్య, పరశురాముడు తదితరులు డా. యాదగిరిని అభినందించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


ఉప్పునుంతలలో బాబాసాహెబ్‌కు ఘనంగా నివాళులు


30 పడకల ఆసుపత్రి ఆవరణలో


అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


నెల్లికొండి గ్రామంలో


ఆత్మకూరులో


అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంద శ్రీనాథ్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కోవిదుడు, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, విద్యావేత్త, మానవతావాది, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రధాన కూడళ్ల ల వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ప్రపంచ మేధావి, బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత ఆయన అడుగుజాడల్లో కొన సాగుదా మన్నారు. ప్రసంగాలకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కట్ట గోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, మండల పంచాయతీ అధికారి నారాయణ, అంబేద్కర్ యువజ న సంఘం అధ్యక్షుడు పాతుకుల కురుమయ్య, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసు లు,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పాతుకుల రాంచంద్రయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య గౌడ్, సి హెచ్ సుధాకర్,డిఎస్ పి నాయకులు శ్రీధర్, సిహెచ్ తిరుపతయ్య, మేకల రామచంద్రయ్య, బొల్లె బాలయ్య,పాతుకుల కొండల్, మేకల కుర్మయ,అంతటి శేఖర్ గౌడ్, కట్ట ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు, అంబేద్కర్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**డా.సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**మూసాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండలం చక్రాపూర్, వేముల,జనంపేట్, గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు జానంపేట గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమ నిర్వాహకులు నక్క లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఎంతో మందికి ఆదర్శప్రాయుడు,భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు.భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జానంపేట మాజీ సర్పంచ్ చెన్నమ్మ వెంకటయ్య, వేముల మల వెంకటయ్య, ఎర్ర వెంకటేష్, చక్రాపూర్ కార్యదర్శి కార్తీక్ నగేష్, లక్ష్మినారాయణ ఎలాప్పు పెద్ద బాలయ్య, శేఖర్ గౌడ్, భగవంతు, దయాకర్ గౌడ్, బ్రహ్మయ్య, సుదర్శన్ గౌడ్, కందూరు శేఖర్, కందూర్ కృష్ణయ్య,పల్లిరాజు,యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**ఉట్కూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం అంబేద్కర్ కళా భవనం దగ్గర సభ ఏర్పాటు చేసి అందులో భాగంగా చిన్నారుల ప్రదర్శన బహుమతుల ప్రదానం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కార్యదర్శులతో కొక్కు శంకర్, కొండన్ భరత్, దుర్గం శీను, నర్సింగప్పాటీచర్ నారాయణ టీచర్, గురునాథ్ టీచర్, ఎల్కోటి జనార్ధన్ రెడ్డి,ఆర్ హనుమంతు, కొండన్ గోపాల్,అశోక్ టీచర, ఆర్ దశరథ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొక్కులింగం, నాయకులు వెంకటేష్, ఎరుకల సంఘం అధ్యక్షులు నరేష్, తిమ్మప్ప, కొక్కు నర్సింలు, మేముసైతం అధ్యక్షులు రంగమొల్ల రాజ్‌కుమార్, బలరాం, నాగరాజ్, శంకర్, నితీష్, రాకేష్, మోహన్, రవిశంకర్,విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**కోయిలకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను అన్ని పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.మండల తహసిల్దార్ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నేతలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ గొప్ప మహనీయుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలకై పనిచేద్దాం**

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకై నేటి యువత పనిచేయాలని నేతలు కొనియాడారు. సోమవారం డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత పౌరులకు రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారని వారు తెలిపారు. నెల్లికొండి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నంబిరాజు, దశరథ్, ఎస్.వెంకటేష్ ,జాకీర్, యాకోబ్, మనోహర్, డి.వెంకటన్న, గుండన్న, గౌస్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో అడుగులు వేద్దాం...**

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అడుగులు వేయాలని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మొగిలి, శ్రీధర్ గౌడ్, బంగారు శ్రీనివాసులు ,మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గాయత్రీ రవి కుమార్ యాదవ్, ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గాలి పంపు శ్రీనివాసులు ,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జానకి రాములు తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరుపొందిన అంబేద్కర్ మహనీయుడికి నివాళి అర్పించడం అదృష్టంగా భావించాలని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని ఆయన అడుగు జాడల్లోనే అభివృద్ధి కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ,దండు శ్రీనివాసులు, డాక్టర్ కృష్ణ ,మహమూద్, రాబర్ట్ ,రాజు తదితరులతో పాటుగా దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**గద్వాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గద్వాలలోని ఆయన విగ్రహానికి గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కావలి నర్సింహులు, ఉపాధ్యక్షుడు ఖాజా మోయినుద్దీన్, మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ఇతర న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడు**

**మాల మహానాడు నాయకుడు రాజన్న**

**అలంపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాన్ని అలంపూర్ నియోజకవర్గంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ కాలనీ నుండి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలు పురవీధుల నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి ఎంపీడీఓ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకుడు రాజన్న మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని రూపొందించి దేశంలో అందరికీ సమన్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అన్నారు. ఒక దళిత కుటుంబంలో పుట్టి పేద కుటుంబం నుంచి వచ్చిన బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి రూపొందించే విధంగా రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు. దేశ చరిత్రలోనే ప్రతి ఒక సమ న్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత కుటుంబం నుండి వచ్చి తను చదువుకొని భారత రాజ్యాంగాన్ని రూపొందించే విధంగా ఎదగడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రతి కులం ఫలితాలు పొందుతున్నారంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి అని అన్నారు. అన్ని కులాల వారు ఎంపీడీఓ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులు సిపిఐ సిపిఎం అన్ని కులాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**ఊరూరా ఘనంగా అంబేద్కర్‌కు ఘన నివాళులు**

**ఇటిక్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని అన్ని కులాలు మతాల వారికి సమానంగా హక్కులు ఉండేలా రాజ్యాంగం రచించారని రాజ్యాంగ కమిటీకి చైర్మన్‌గా అంబేద్కర్ పనిచేసి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా భారతదేశంలో ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని అన్ని వర్గాలకు చెందిన వారు అంబేద్కర్ అని ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కొండేరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలోని పదవ బెటాలియన్ లో కమాండెంట్ ఎన్. వి సాంబయ్య అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కొండేరు గ్రామంలో దివంగత మాజీ ఎంపీ తనయుడు మంద శ్రీనాథ్. మాజీ సర్పంచ్ వీరన్న, రాంరెడ్డి, గోపి, కాజా బాషా, బి.వీరన్న తదితరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతేకాక పుటాన్ దొడ్డి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి, ఎర్రవల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు తో కలిసి నివాళులర్పించారు. సాతర్ల, ఇటిక్యాల గ్రామాలలో ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, మాజీ సర్పంచ్ జయ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ యాకోబు అల్లబకాస్ తదితరులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు వారు నివాళులర్పించారు. అదేవిధంగా వేముల. ఇటిక్యాల గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు రెండు మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, జగదీశ్ రెడ్డి స్థానిక బిజెపి కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్. కిషోర్ గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాలలో పాఠశాల కరుస్తుందంటూ మధులిక గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ బృందంతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే షాబాద్, ఉదండాపురం, చాగాపురం తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు యువతతో కలిసి ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

**తిమ్మాపురంలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ**

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్న నాయకులు**

**ఇటిక్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. గ్రామ పెద్దలు కలిసి డా. బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించేందుకు అంబేద్కర్ చైర్మన్‌గా ఉండి అన్ని కులాల మతాల వారికి సమాన హక్కులు ఉండేలా రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని ఆయన ఆశలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, నాయకులు మంద శ్రీనాథ్, శ్రీధర్ రెడ్డి, పోతురాజు సోమనాద్రి, వెంకటేష్ యాదవ్, మద్దిలేటి యాదవ్, గుమ్మ గోవర్ధన్, బజారన్న, గ్రామ నాయకులు..గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**

**మండ్లదేవన్న నాయుడు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు పేర్కొన్నారు. అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నాడు వనపర్తి పట్టణంలో


నివాళులు అర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు

అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవన్న నాయుడు ఆయన మాట్లాడుతూ ఈదేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కదమంచి శేఖర్ గుజ్జులనరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యములో డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే హరిజన, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని,రాజ్యాంగంలో వారు పొందుపరచిన చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌యస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు.

**భారత రాజ్యాంగం వర్ధిల్లాలి**

**ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ఏప్రిల్ 14 న భారతరత్న డా. భీమావు అంబేద్కర్ జయంతి సందర్భంగా మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు కదుకుంట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో అలంకరించి వారిని స్మరించుకోవడం జరిగింది.అంబేద్కర్‌ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే అని అంత్యోదయ సాధనతో అట్టడుగు పేదలకు, నిరుపేదలకు రాజ్యాంగంలో కల్పించిన సర్వహక్కులను ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమే అమలు చేస్తుందని పేర్కొన్నారు. గతా 60 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాల కొరకే రాజ్యాంగాన్ని ,అంబేద్కర్ వాడుకోవడం తప్ప, వారికి రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల ఏనాడు చిత్తశుద్ధితో లేదనీ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు సంద వెంకటేష్, కదుకుంట్ల బూత్ అధ్యక్షులు చింతకాయల అంజి ,తిరుమల్ యాదవ్, తిరుపతయ్య , సంతోష్, జిపి వెంకటేష్, చైతన్య యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**భావితరాలకు స్ఫూర్తి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం:**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భావితరాలకు డా, అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా డా. బి .ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళులర్పించారు.


తిమ్మాపురం గ్రామంలో


నివాళులర్పిస్తున్న మండ్ల దేవన్న నాయుడు


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

## బిఆర్ఎస్ హయాంలో నిలువెత్తు గౌరవం..

- 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాం..
- సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం..
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, నాయకులు

**జడ్చర్ల, ఏప్రిల్14 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించుకున్నామన్నారు. పరిపాలనకు గుండెకాయ లాంటి తెలంగాణ రాష్ట్ర సచివాలయంకు ఆమహనీయుడి పేరు పెట్టుకున్నామనిమాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. సి.లక్ష్మారెడ్డి తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ, పాత బజారు వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమన్నారు. ప్రపంచంలోని మహనీయుల జాబితాలో అగ్రగణ్యుడుగా అంబేద్కర్ ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సమ సమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కులాలకు అతీతంగా మహనీయులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అది మనందరి బాధ్యతని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి , బుక్కా మహేష్, ఉమాశంకర్‌గౌడ్, నాయకులు పాలాది రామ్మోహన్, బికెఆర్, శ్రీకాంత్, కరాటే శ్రీను, టైగర్ నరసింహ, నాగిరెడ్డి, వీరేష్, ఇంతియాజ్, ఇటె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే

**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన వర్గాలకు నిరుపేదలకు అండగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పర్వతాపూర్ సల్కలాపూర్ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలతో పాటు గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతి పల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంతో పండుగల నిర్వహిస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ నిరుపేదలతో పాటు అణగారిన వర్గాల కోసం బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించాడని ఆయన స్ఫూర్తితోనే మనందరం తమ తమ హక్కులను వినియో గించుకుంటున్నామని చెప్పారు. అట్టడుగులో ఉన్న నిరుపేదల కోసం గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. అంతకుముందు గ్రామంలో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకటేశ్వరరావు, విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, సాయి చరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్యామ్ ,రాము నాయక్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**మానవపాడ్, ఏప్రిల్14 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా మానోపాడు మండలం జల్లాపురం శివారులోని 44వ జాతీయ రహదారి పైన ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ఐ చంద్రకాంత్ తెలిపిన ప్రకారం నాందేడ్ నుంచి పసుపు లోడుతో కేరళకు వెళ్తున్న లారీ టిఎన్ 59బివి 9325 జల్లాపురం శివారులోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఆగి ఉంది. అదే సమయంలో షాద్‌నగర్ నుంచి ఏపీలోని ఆళ్లగడ్డ వెళ్తున్న లారీ ఎపి 16 టియు 6838 అతివేగంతో వచ్చి ఆగి ఉన్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనకాల లారీలో ఉన్న డ్రైవర్ షేక్ హుస్సేన్ భాష (55) క్లీనర్ కదిరి వీరయ్య (54) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదానికి సంబంధించి ఇలాంటి ఫిర్యాదు అందలేదని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

## హిల్ పార్క్ హోటల్ పాక్షిక ధ్వంసం : కేసు నమోదు

**బాలానగర్, ఏప్రిల్14 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున హిల్ పార్క్ ముందు భాగాన్ని కొందరు వ్యక్తులు జెసిబి, హిటాచిల సహాయంతో ధ్వంసం చేశారు. ఎస్సై లెనిన్ వివరాల ప్రకారం..హిల్ పార్క్ హోటల్ యజమాని సయ్యద్ జావిద్, భాస్కర్‌కి మధ్య గత కొంతకాలంగా హోటల్ ఉన్న భూమికి సంబంధించి గొడవలు జరుగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున హిల్ పార్కులో పనిచేస్తున్న సిబ్బందిని పంపించి, జేసిబి, హిటాచిల సహాయంతో హిల్ పార్క్ ముందు భాగాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై యాజమాని సయ్యద్ జావీద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## శ్రీ గురులోకమసంద్ ప్రభువుని దర్శించుకున్న మాజీ మంత్రి

**మద్దూర్, ఏపిల్ 14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ గురులోకమసంద్ ప్రభువు దేవస్థానాన్ని మాజీ మంత్రి సత్యవతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లంబాడా గిరిజన ఆరాధ్య దైవమైన ప్రభువుని సందర్శించడం ఆమె అదృష్టమని ఆమె అన్నారు. గత వారం రోజుల నుంచి జాతర కొనసాగడం చివరి రోజు సందర్శించుకోవడం తనకు ఎంతో సంతోషకరమని ఆమె అన్నారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు ఎంతో ఇష్టమైన గురులోకమసందు ప్రభువు దేవస్థానం అభివృద్ధి కోసం ఎప్పటికీ వెనుకంజ వేయమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ సలీం, కోస్గి వస్తావా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, మద్దూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, కొత్తపల్లి పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**మక్తల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసిందని, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకొని సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గవినోళ్లరాధాలక్ష్మారెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్‌లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరి ధాన్యం క్వింటాలుకు రూ. 2300లు కనీస మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులుతాము పండించిన ధాన్యంతడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి, సిసిశ్రీనివాసులు,మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల స్వప్న, కార్యదర్శి బోడి సుజాత, మాసన్న, అనంతమ్మ, జయమ్మ, అనిత, మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య గౌడ్, నాయకులు చందర్, డబ్బా సువ్వన్న, పులిమామిడి నరసింహులు, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పానుగల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన భీమయ్యకు రూ.60,000, బాలయ్య కు 37,500, ఉషన్నకు 30,000 ,జ్యోతి కి 25,500, సుభద్రమ్మకు 15,000, ఎల్లమ్మకు 12,500, సాయిలుకు 12,500, ఈదమ్మకు 7,500 రూపాయల మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి అత్యవసర సమయంలో అండగా ఉంటుందన్నారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, రాజు, శ్యామ్ గౌడ్, హేమవర్ధన్, కుర్మయ్య, ఆశన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి




విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, ఆగస్టు14 ప్రభాతవార్త:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్‌ను అందించవచ్చునన్న లక్ష్యంతో తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రద్ధ చదివించాలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సూచించారు. మంగనూరు విజ్ఞాన వేదిక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ట్యుటోరియల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పతాకాన్ని ఎగరవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నింటిలో విద్య ఎంతో గొప్పదని అలాంటి విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం సొంత ఖర్చులతో ట్యుటోరియల్ ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రాజకీయ దృష్టితో కాకుండా సామాజిక దృష్టితో ఆలోచించి ప్రోత్సహించాలన్నారు. ప్రపంచమే వసుదైక కుటుంబం అనే భావన వచ్చిందని ఇది పేద, మధ్య తరగతి పిల్లలకు ఉపకరించే, సామాజిక సమానత్వాన్ని సాధించే నిర్ణయం అన్నారు. ఇలాంటి విద్యావిధానాన్ని ఉపాధ్యాయులు, విజ్ఞానవంతులు, మేధావులు, రాజకీయ నాయకులు, సబ్బండ వర్గాలు సహకరించి చిన్నారుల ఎదుగుదలలో భాగస్వాములు కావాలన్నారు. మంగనూరు గ్రామం అంటే తమ కుటుంబానికి ప్రత్యేక ఆదరణ ఉందని గ్రామంలో త్వరలోనే గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తామని అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి తోడ్పడుతామన్నారు. ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. విజ్ఞానవేదిక సభ్యులు బొట్క కొండయ్య తిమ్మగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బోధించు సమీ కరించు పోరాడు నినాదంతో అంబేద్కర్ చూపిన మార్గంలో పైనుంచి భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా చరిత్రలో నిలవాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు అంబేద్కర్ చూపిన మార్గంలో చదువులో ముందుండి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తూడి పుల్లారెడ్డి, మిద్దె రాములు మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, బి వెంకటయ్య, అమృత్ రెడ్డి, మాసయ్య యాదవ్, మల్లికార్జున్, జాలం కృష్ణయ్య, గుడ్లవెంకటయ్య, బొట్క కొండయ్య, బొట్క తిరుపతయ్య, గుడ్ల శంకర్, సిఆర్ సుధాకర్ కూడా వెంకటయ్య, మమత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దు : దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి



భూత్పూర్ సింగిల్ విండోలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, ఏప్రిల్14, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సింగిల్ విండ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణ మాఫీతో పాటు రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు విరివిగా ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రాల నేర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పటిష్టంగా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ఇతర నాయకులు రేకులపాటి భూపతిరెడ్డి, జైదుశ్రీనివాసులు, లిక్కివిజయ్‌కుమార్‌గౌడ్, రాంరెడ్డి, గడ్డంరాములు, వెంకటేష్, పీఏసీఎస్‌సీఈఓ రత్నయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిర

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావి అని సీనియర్ సివిల్ జడ్జిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, డి.ఇందిరా అన్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం ఏనుగొండలోని రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో నిర్వహించిన డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా మాట్లాడుతూ డా. బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనం గురించి వివరించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషి చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, కోశాధికారి జగపతి రావు, రాష్ట్ర, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య, తిరుపతిరెడ్డి, బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, జి హెచ్‌యం చంద్రకళా, రెడ్ క్రాస్ మేనేజర్ ఎ. నరసింహా, సన్నిధి ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల అధ్యక్షునిగా ధర్మేంద్ర సాగర్

**శ్రీరంగపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బీసీ పొలిటికల్ జెఎసి శ్రీరంగపూర్ మండల నూతన అధ్యక్షుడిగా ధర్మేంద్రసాగర్ ఎన్నికయ్యారు. బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతకు ముందు అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్‌ను మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్‌ను మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోయేపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని వారు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండలఅధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్‌గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్ వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురభి బీరప్ప పండుగ

**తెలకపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నడిగడ్డ గ్రామ శివారులో గల సురభి బీరప్ప పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి డోలు వాయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లభ రెడ్డి, మామిళ్ళపల్లి యాదయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్, తెలకపల్లి టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ బాలాగౌడ్, నరేందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ, శేఖర్ రెడ్డి, పులిపాటి శ్రీను, మైనార్టీ నాయకులు ఫరీద్, కుమ్మరి బాలస్వామి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**అడ్డాకుల, ఏప్రిల్14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి విస్తృతంగా పర్యటించి,పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు, సిఆర్ఆర్ నిధులతో ఎస్సీ కాలనీలో వివిధ అభివృద్ధి పనులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధ పనులు, ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ పనులకు, వాల్మీకి ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణపనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీసీ రోడ్లను, ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ15 నెలల కాలంలోనే ఎన్న డూ లేని విధంగాశాఖాపూర్ గ్రామంలో రూ.78 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని పడకేసిందని, శాఖపూర్ గ్రామంలో బిఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో ఒక డబల్ బెడ్ రూమ్ ఇల్లు గాని, ఒక రేషన్ కార్డు గాని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు గత ప్రభుత్వం చేసిన అప్పు లకు వడ్డీలుకట్టుకుంటూ, ఒక్కొక్క హామీని నెరవేరుస్తుందని, త్వరలో శాఖాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ వి.కురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు కె.నాగిరెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి గంగుల విజయ మోహన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధిక, మాజీ ఎంపీటీసీ శకుంతల, జగదీశ్వర్, బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989,90 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా ఒకరికొకరు పలకరించుకుంటూ 35 సంవత్సరాల తరువాత మిత్రులందరు ఒకే దగ్గర కలవడం ఆనందంగా ఉందన్నారు. అప్పట్లో విద్యను అభ్యసించిన గురువులు జనార్దన్‌రెడ్డి, సత్తి నరసప్ప, సాయిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, శంభు లింగంలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యనభ్యసించిన గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**నారాయణపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజక వర్గంలోని కొత్తపల్లి మండలం గోర్లోని బావి గ్రామంలో లోఓల్టేజ్ కరెంటు వలన ఎండిపోయిన వరి పొలాలను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరానికి 40 వేల రూపాయలను నష్టపరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు.



పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## శక్తిపీఠంలో ఏం జరుగుతోంది..?

మొదటి పేజీ తరువాయి భాగం..

కావల్సిన పుస్తకాలు, కంప్యూటర్లు, ఇంటికి అవసరమయ్యే ఎల్.ఈ.డీ టీవీలు, కంప్యూటర్లు, సీసీ కెమెరాలు దేవస్థానం నుండి కొనుగోలు చేస్తూ ఆలయానికి వినియోగించినట్టు దొంగ లెక్కలను రికార్డులలో రాస్తున్నట్లు ఆరోపణలు వినిస్తున్నాయి. భక్తులు వేసవి కాలంలో సమర్పించిన ఫ్రిజ్లు, కూలర్స్, ఇన్వర్టర్లు కూడా దేవస్థానమే కొనుగోలు చేసినట్టు లెక్కలు రాయడమే కాగ సదరు వస్తువులను ఆలయానికి వినియోగించకుండా దర్జాగా తమ ఇళ్లకు వాడుతున్నారు. ఇక విద్యుత్ సామాగ్రి, నిత్యావసర వస్తువుల దోపిడికి అడ్డూ అదుపు లేదంటే అతిశయోక్తి కాదు.

**టెండర్ల లెక్కలేవి..?**

ఆలయంలో దేవస్థానం భూములు, చీరలు, టెంకాయల పార్కింగ్, పుస్తక విక్రయశాల, క్యాంటిన్ వంటి వాటికీ బహిరంగ వేలం నిర్వహించి, వచ్చిన ఆదాయాన్ని ఆలయానికి జమచేయాలి. అయితే ఇక్కడి అధికారి మాత్రం టెండర్లకే టెండర్లు పెట్టే ఘనుడు అనిపించుకున్నాడు. 2022లో దేవస్థానంలోఅమ్మవారికి సమర్పించే చీరలను సేకరించి భక్తులకు విక్రయించేందుకు రెండేళ్ల కాల పరిమితితో టెండర్ వేయగా"సతీష్" అనే ఓ గుత్తేదారుడు టెండరును దక్కించుకున్నారు. అయితే అప్పటికే ఆలయంలో రూ.50 లక్షల విలువ చేసే చీరలు మిగిలిఉన్నాయి. దీంతో ఆలయ ఈఓ వాటిని దేవదాయశాఖ నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా, మూడో కంటికి తెలియకుండారూ.50లక్షల విలువచేసే 9329 చీరలను రూ.17 లక్షల80 వేలకు సతీష్‌కు విక్రయించారు. మిగితా రూ.20 లక్షల చీరలను తన కారులో ఎప్పటికప్పుడు తరలించి తీసుకెళ్లి నట్లు సమాచారం. కాగా గుట్టుగా సతీష్‌కు విక్రయించిన దేవస్థానం లోని 9329 చీరలకు ఇంకా 4 లక్షల పైనే చెల్లించాల్సి ఉంది. టెండర్ కాల పరిమితి ముగిసి ఆరు నెలలు అవుతున్నా ఇంకా చెల్లింపులు జరగలేదంటేఆలయానికి ఈఓఎన్ని లక్షలు గండి కొడుతున్నారో తెలుస్తుంది. ఇదిలా ఉండగాగుత్తేదారుడు చెల్లించిన పైకానికి దేవస్థానంవారు ఎప్పటికప్పుడు రశీదులుకూడా ఇవ్వరు. పైగా గుత్తేదారుడి నుండి ఆలయ ఈఓ తన పర్సనల్ అకౌంటుకు ఫోన్ పే ద్వారాఅప్పుడప్పుడుతీసుకోడంమరింతఅనుమానాలకు తావిస్తుంది.

**అసెంబ్లీ సాక్షిగా..**

ఆలయంలో జరిగే అవినీతి పై ఆరా తీయాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి శాసన మండలిలో సాక్షాత్తు సభాపతి తోనే మొరపెట్టుకున్నా, హిందు సంఘాలు, మఠా చార్యులు ఎండోమెంట్ ఆఫీస్ దగ్గర ధర్నాలు చేసినా దేవదాయశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోగా అవినీతి ఆరోపణలు కలిగిన ఆలయ ఈఓను బదిలి చేయడమో లేక అతని పై చర్యలు తీసుకోవడం చేయడం మానేసి, మరిన్ని అధికారాలను ఈఓకు కట్టబెట్టి అండగా నిలువడం వెనక కారణాలేంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆలయ ఈవో అసిస్టెంట్ల చేతికి ఈఓ అధికారాలు అప్పజెప్పారు. అటెండర్‌గా పని చేసే ప్రదీప్ అనే వ్యక్తికి రికార్డు అసిస్టెంట్‌గా ప్రమేషన్ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

**ఎలాంటి అవినీతి జరగడం లేదు : ఈఓ పురేందర్ కుమార్**

అష్టాదశ శక్తిపీఠాలలో ఐదో శక్తిపీఠమైన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో ఎలాంటి అవినీతి జరగడం లేదు. చీరల వేలం పాటలో నేను ఎలాంటి డబ్బులు తీసుకోలేదు. చీరల వేలం దారుడు సతీష్ అనే వ్యక్తి నుంచి నేను 50,000 అప్పుగా తీసుకున్నాను. నేను ఎలాంటి తప్పు చేయలేదు.

## ఈతకు వెళ్లి ఐదుగురు జలసమాధి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ కడియాల మోహన్ డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన క్వారీ తవ్వినకాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి వి పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన వారిలో ఒకరి మృతదేహానికి వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించగా, మరో ఇద్దరి మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ గాంధీనాయక్ తెలిపారు.

## బాలానగర్‌లో ఈతకు వెళ్లి ఇద్దరి గల్లంతు

**బాలానగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాలానగర్ మండలం మోతిఘనపూర్ పెద్ద చెరువులో గంగాధర్ పల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈతకు వెళ్లి చెరువులో పడి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. గంగాధర్ పల్లికి చెందిన శివకుమార్ (46) ఈతకు వెళ్లి చెరువులోని పొదలలో చిక్కుకున్నాడు. అతనిని కాపాడే ప్రయత్నంలో యాదగిరి (22)కూడా చిక్కుకొని మృతిచెంది ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాలానగర్ ఎస్సై లెనిన్ రెస్క్యూసిబ్బందిచెరువులో మృతదేహాలనుగాలిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా బీరప్ప బండారు మహోత్సవం

### పాల్గొన్న ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

**మక్తల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీర లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మక్తల్ మండలంలోనికర్నిలో సోమవారం బీరప్ప బండారు మహోత్సవం ఘనంగా జరిగింది. ఈనెల 12 నుంచి ప్రారంభమైన బీర లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా కృష్ణానది నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీరప్ప భక్తులు బండారు (పసుపు) చల్లుకొని బండారు మహోత్సవంలో తన్మయత్వం చెందారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ, మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరిలు బండారు మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ కులస్తులకు బండారు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే బీరప్ప బండారు మహోత్సవాన్ని కురుమ కులస్తులు ఇప్పటికీఏమాత్రం మరవకుండాఘనంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక భావనతో ముందుకు సాగితేనేప్రపంచమంతా సుభిక్షంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళ వారం జమ్ములమ్మ పూజ, బుధవారంఎల్లమ్మ బండారు ఉత్సవాలను నిర్వహించను న్నారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, టిఎస్ టిపిసి మాజీ చైర్మన్ దేవరిమల్లప్ప, మాజీ ఎంపీపీబి.కొండయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపిటిసిలు బలరాం రెడ్డి, గాసం చిన్న రంగప్ప, వసంత గౌడ్, నారాయణ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, నిర్వాహకులు నామాల బాలరాజు, వినోద్ కుమార్, గడ్డమీది రవి, పూజారి రంగప్ప, పాండప్ప, చిన్న నరసప్ప, రవికుమార్, పించర్ల రాము, చెవిటి లింగప్ప, గిల్లి నరసింహ, భీమేష్, కటికెలి హనుమంతు, గాజుల మహబూబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని కాపాడిన ఎస్సై

**పెబ్బేరు, ఏప్రిల్14 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి వాట్సాప్ గ్రూప్లో కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు ఒక వీడియోను పోస్ట్ చేశారు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇయగా ఎస్సై యుగంధర్ రెడ్డి స్పందించి వెంటనే అతను మొబైల్ లొకేషన్ ట్రేస్ చేసి రంగాపురం గ్రామం కొంత దూరంలో వ్యవసాయ భూమిలో అతను పురుగుల మందు తాగడానికి సిద్ధంగా ఉన్నాడు. వెంటనే అతని చేతిలో ఉన్న పుల్లమందు డబ్బాను తీసివేసి పోలీస్ వాడడంలో పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమస్యపై స్పందించిన ఎస్సై యుగంధర్ రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకట్ రాములు డ్రైవర్ రామన్ గౌడ్ ఉన్నారు.

